క్లుప్తంగా

అవగాహన సదస్సు


మహిళలకు అవగాహన కల్పిస్తున్న శైలజ

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని ఐకేపీ క్యాలయంలో బుధవారం మండల సమైక్య ఆధ్వర్యంలో బాలల, మహిళల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా సాధికారిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శైలజ మాట్లాడుతూ.. మహిళా సాధికారత కేంద్రం సేవలను వివరించారు. మహిళలకు సమస్య వస్తే కుంగిపోకుండా ధైర్యంగా ఉండాలని, సఖీ 181 సెంటర్, ఆర్థిక అక్షరాస్యత, ప్రణాళిక, పొదుపు గూర్చి అవగాహన కల్పించారు. పిల్లలపై ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, 18 సంవత్సరాలలోపు పిల్లలు ఆపదలో హెల్ప్ లైన్ నంబర్ 1098 సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో సునీత, డీపీఎం రాధ, అధ్యక్షుడు సుజాత, ఏపీఎం తిరుపతి, సీసీలు అరుణ, వినోద, శ్రీనివాస్, రాములు, సారయ్య ఉన్నారు.

గుణాత్మక విద్యను అందించాలి


మాట్లాడుతున్న ఎంఈవో రామయ్య

గన్నేరువరం: విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు ప్రాథమిక స్థాయిలో ఎఫ్ఎల్ఎన్, ప్రాథమికోన్నత పాఠశాలలో లీప్ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని ఎంఈవో రామయ్య తెలిపారు. ఎమ్మార్సీ భవనంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో త్వరగా నమోదు చేయాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతా పాటిస్తూ మెనూ ప్రకారం అందించాలని, బెస్ట్ ప్రాక్టీస్ విద్యార్థులను గుర్తించి మరింత ప్రోత్సహం అంచాలన్నారు. ఐదేళ్లకుపైగా ఉన్న ఉపాధ్యాయుల వివరాలను అందించాలని, పాఠశాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యార్థి హాజరుశాతం తక్కువ ఉంటే తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. సమావేశంలో జంగపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం శారధ, తదితరులు పాల్గొన్నారు.

పత్తిసాగు విధానంపై శిక్షణ

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్‌లో జాతీయ పత్తి పరిశోధన సంస్థ సహకారంతో కేవీకే ఆధ్వర్యంలో అధిక సాంద్రత, మధ్యస్థ సాంద్రత పత్తి సాగుపై రైతులకు శిక్షణ ఇచ్చారు. కేవీకే సేద్య విభాగ శాస్త్రవేత్త విజయ్ రైతులకు సూచనలు చేశారు. ఏవో గణేశ్, రాజేశ్, విష్ణు, ప్రవీణ్, రమేశ్, సౌజన్య ఉన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్ ప్రథమ సంవత్సర విద్యార్థుల ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల డైరెక్టర్ కందుకూరి శంకర్ హాజరై మాట్లాడారు. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీ విప్లవాత్మక మార్పులు సృష్టిసుందని, అన్ని రంగాల్లో విస్తరిస్తోందని, దీనిపై విద్యార్థులు పట్టు సాధించి ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

టీ షర్టులు అందజేత



గన్నేరువరం: తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని జిల్లా స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న గుండ్లపల్లి మహాత్మాజ్యోతాబాపూలే బాలికల పాఠశాల విద్యార్థులకు గన్నేరువరం మండల లయన్స్ సభ్యులు బుధవారం టీ షర్టులను పీఈటీ శిరీష సమక్షంలో అందజేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో 24 మంది క్రీడాకారులు ప్రతిభ కనబర్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బూర రామకృష్ణ, లియో అడ్వైజర్ బూర శ్రీనివాస్, కార్యదర్శి జీల ఎల్లయ్య, పాల్గొన్నారు.

అన్నయ్యగౌడ్‌కు సన్మానం

వీణవంక: పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ అన్నయ్యగౌడ్‌ను మండలంలోని గౌడ కులస్తులు పెద్దపల్లిలో కలిసి సన్మానించారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన అన్నయ్యగౌడ్‌కు చైర్మన్ పదవి కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమల్లు, సమ్మయ్య, చేపూరి మొగిళి, రాజారాం తదితరులు ఉన్నారు.

కేటాయించరు.. పూర్తి చేయరు

- 'డబుల్ ఇళ్ల పంపిణీ చేసేదెన్నడో..?
- దరఖాస్తుల స్వీకరణ, ఎంపిక సర్వేతో సరిపెట్టిన అధికారులు
- నిర్మించినవి నిరుపయోగం, మరికొన్ని అసంపూర్తి
- నెరవేరని పేదల సొంతింటి కల


ధర్మారంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు


ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న అధికారులు (ఫైల్)

జమ్మికుంట: నిరుపేదల సొంతింటి కల నెరవేరడం లేదు. ఎన్నికల్లో డబుల్ ఇళ్లు అందిస్తామనే హామీలతో పార్టీలు అధికారంలోకి వస్తున్నాయి కానీ అమలు చేయడం లేదు. ఎన్నికల తర్వాత హామీలను మరిపోవడంతోపాటు జ్యాప్యం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా పేదల కల సాకారం కావడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పంపిణీ చేయకపోవడంతో నిరుపయోగంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల ఊసే లేదని వాపోతున్నారు.

మూడేళ్లు కావస్తున్నా పంపిణీ జాడే లేదు

గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. అందుకు అనుగుణంగా మున్సిపల్ పరిధిలో 500 ఇళ్ల నిర్మాణానికి స్థలాలు ఎంపిక చేసింది. మున్సిపల్ పరిధి ధర్మారంలో 152 పూర్తి చేయగా మరో రెండు చోట్ల నిర్మాణం నిలిచిపోయింది. అర్హులకు ఇళ్లు కేటాయిస్తామని దరఖాస్తులు స్వీకరించి ఇంటింటి సర్వే నిర్వహించారు. మూడేళ్లు కావస్తున్నా ఎంపిక, పంపిణీ జాడే లేదు. ప్రతిపక్షాలు ఆందోళనలు, ధర్నాలు చేస్తున్నా పంపిణీ ముందుకు సాగడంలేదు. మున్సిపల్ పరిధిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం 4,359 మంది నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నారు. అప్పటి తహసీల్దార్ నేతృత్వంలో 15 బృందాలుగా అర్హులైన నిరుపేదల వివరాలను అధికారులు సేకరించి జాబితా సిద్ధం చేశారు. తుది జాబితాను కలెక్టర్‌కు అందించి అర్హులకు ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు. ఇంటింటి సర్వే నిర్వహించారు, తుది జాబితాపై అభ్యంతరాలుంటే తెలపాలని మున్సిపల్‌లో బహిరంగా ప్రకటన చేసి ఏళ్లు గడుస్తున్నాయి. లబ్ధిదారుల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని అభ్యంతరాల స్వీకరణపై విచారణ చేపట్టి తుదిజాబితాను తహసీల్దార్, మున్సిపల్‌లో చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజల సమక్షంలో బహిరంగా సమావేశం నిర్వహిస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామని దరఖాస్తు స్వీకరణ సమయంలోగా తెలిపారు. కానీ మున్సిపల్ పాలకవర్గం సమయం ముగియవస్తున్నా ఇళ్ల పంపిణీకి మోక్షం లేదు.

లేనోళ్లకు ఇళ్లు ఇవ్వాలి



ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాను. ఎలాంటి వ్యవసాయ భూమి, ఇంటి జాగ, ఇల్లు లేదు. కిరాయి ఇంట్లో ఉంటూ పని చేసుకొని జీవనం సాగిస్తున్నాను. లేనోళ్లకు ఇళ్లు ఇవ్వాలని కోరుతున్నాను. డబుల్ బెడ్‌రూం ఇళ్లు కోసం దరఖాస్తు చేసుకున్నా, మంజూరైతదని అనుకుంటున్నాను, పంపిణీ ఎప్పుడు చేస్తారో తెలియదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు కేటాయిస్తే రుణపడి ఉంటాను.

–కూన రాజు, దరఖాస్తుదారుడు, జమ్మికుంట

అర్హులను ఎంపిక చేశాం



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో డబుల్ ఇళ్లు కొన్ని పూర్తిగా కాగా, మరో రెండు చోట్ల నిర్మాణం అసంపూర్తి ఉంది. దరఖాస్తులు స్వీకరించి అర్హులను ఎంపిక చేశాం. ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంపిణీపై దృష్టి సారిస్తాం.

– రమేశ్‌బాబు, తహసీల్దార్ జమ్మికుంట

కొనుగోళ్లపై ఆందోళన వద్దు

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్: పండించిన ప్రతీ వడ్ల గింజను కొనుగోలు చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని రామకృష్ణకాలనీ, నుస్తులాపూర్, బాలయ్యపల్లి, మొగిలిపాలెం, పొలంపల్లి, నర్సింగాపూర్, మల్లాపూర్, మన్నె ంపెల్లి, పొరండ్ల గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. కొనుగోళ్ల విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులతో మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనారా యణ గౌడ్, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, లక్ష్మారెడ్డి, రాజేందర్ రెడ్డి, బండారి రమేశ్, ఎస్.కొండల్‌రావు, పోలు రాము, రమేశ్, గడ్డం రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, మాచర్ల అంజయ్య, డి.సంపత్ రెడ్డి, కుమార్, రాజిరెడ్డి, సీహెచ్ రవి, లింగయ్య, చిట్టిబాబు, సంపత్, మల్లేశం, యాదయ్య, ఆశిక్ పాషా, ఎస్.సమ్మయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

దళారులకు విక్రయించొద్దు

చిగురుమామిడి: దళారులకు ధాన్యం విక్రయించొద్దని తహసీల్దార్ ఎం. రమేశ్ అన్నారు. బుధవారం మండలంలోని ముదిమాణిక్యం, గాగిరెడ్డిపల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతుల నుంచి పచ్చివడ్లను కొనుగోలు చేసేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీఓ ఖాజామొయినొద్దీన్, చిగురుమామిడి సింగిల్‌విండో అధ్యక్షుడు జంగ వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుడా చైర్మన్‌కు వినతిపత్రం

గన్నేరువరం: గుండ్లపల్లి స్టేజీ నుంచి గుండ్లపల్లి జీపీవరకు రోడ్డుకు ఇరువైపులా సుడా నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డికి గుండ్లపల్లికి చెందిన నాయకులు, గ్రామస్తులు బుధవారం కరీంనగర్‌లో వినతిపత్రం అందజేశారు. బేతెల్లి రాజేందర్ రెడ్డి, చింతల పర్శరాములు, వంగల సత్యనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

దోపిడీని అరికట్టాలి

గన్నేరువరం: కొనుగోలు కేంద్రాల్లో దోపిడీని అరికట్టాలని తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు బామండ్ల రవీందర్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు.

అనుమతి ఇవ్వొద్దు

గన్నేరువరం: గ్రానైట్ తవ్వకాలను జరిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, అనుమతులు జారీ చేయొద్దని కోరుతూ చాకలివానిపల్లె గ్రామస్తులు బుధవారం తహసీల్దార్ నరేందర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రానైట్‌కు అనుమతిస్తే గ్రామానికి ప్రమాదకరమని శంకర్, బాబు, తిరుపతి, వినయ్, కృష్ణకుమార్, అనిల్, నవీన్, శ్రీకాంత్, కొమురయ్య, నర్సయ్య, యాదగిరి అన్నారు.

'కేతిరెడ్డి' ఇంటికి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

తిమ్మాపూర్: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం హైదరాబాద్ వెళ్తూ మార్గమధ్యలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ఇంటికి వచ్చారు. కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడి లంచ్ చేశారు. అనంతరం పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సూచించారు. మండలంలోని పలువురు నాయకులు దేవేందర్‌రెడ్డి ఇంటికి చేరుకొని కౌశిక్‌రెడ్డితో సెల్ఫీ దిగారు. ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, జిల్లా నాయకులు నాయిని వెంకట్ రెడ్డి, వేల్పుల మల్లయ్య, బుచ్చిరెడ్డి, సంపత్, పోతరాజు దేవేందర్, గడ్డి రమేశ్, వీరేశం, సాగర్, అరవింద్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, విజయ్ పాల్గొన్నారు.

ఎస్టీయూ జమ్మికుంట శాఖ

జమ్మికుంట: ఎస్టీయూ(రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) జిల్లా కౌన్సిలర్ పురుషోత్తమూర్తి, ఎస్ రాజమౌళి ఆధ్వర్యంలో జమ్మికుంటశాఖ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీరజాక్, కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా సమ్మయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా రఘు, కార్యదర్శులుగా మహేందర్, శ్రీని వాస్, రాజు, పరిశీలకుడిగా శ్యాం కుమార్ ఎన్నికయ్యారు.

విలువిద్యలో ప్రతిభ

సైదాపూర్: రాంచంద్రాపూర్‌కు చెందిన కుందేళ్ల విహాన్‌రాజ్ విలువిద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. 15న హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి ఎస్ఎఫ్ఏ చాంపియన్ షిప్ అండర్–10 బాలుర విభాగంలో బంగారు పతకం సాధించాడు. విద్యార్థిని మండల అధికారులు, గ్రామస్తులు అభినందించారు.

వ్యక్తి రిమాండ్

శంకరపట్నం: సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన సుంకరి సారయ్య(60) ఆత్మహత్యకు కారణమైన అదే గ్రామానికి చెందిన పెరుమాండ్ల రాజాబాబును బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు కేశవపట్నం ఎస్సై రవి తెలిపారు. రాజాబాబుకు ఎకరం భూమిని సారయ్య అమ్మితే మూడు ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడనే ఆవేదనతో ఆగస్టు 14న కేశవపట్నం శివారులో సారయ్య గడ్డిమందు తాగాడు. వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుమారుడు చందర్ ఫిర్యాదుతో కేసు విచారణ చేసి రాజాబాబును రిమాండ్‌కు తరలించామన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

శంకరపట్నం: మండలంలోని చింతలపల్లి కి చెందిన బొంతల మల్లయ్య(70)ను బుధవారం గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. వ్యవసాయపనులు ముగించుకుని లింగాపూర్–చింతలపల్లి రోడ్డుపక్కన నిల్చొని ఉండగా ప్రమాదం జరిగింది. 108 సిబ్బంది సతీశ్‌రెడ్డి ప్రథమ చికిత్స చేసి కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.

స్వేరోస్ పోస్టర్ ఆవిష్కరణ

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో బుధవారం స్వేరోస్ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. స్వేరోస్ రాష్ట్ర కన్వీనర్ గడప రాజు మాట్లాడుతూ... 27న సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ డే నిర్వహించనున్నామని, కార్యక్రమానికి జిల్లాల నుంచి స్వేరోమిత్రులు, విద్యార్థుల, మేధావులు, కళాకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సీనియర్ నాయకులు గొర్రె చిరంజీవి తదితరులు ఉన్నారు.

కవితా సంకలనం..

హుజూరాబాద్‌రూరల్: పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత నాగుల సత్యంగౌడ్ రచించిన పోలీస్ అమరవీరుల పాత్ర తరతరాలకు తరగని చరిత్ర అనే కవితా సంకలనాన్ని సీఐ తిరుమల్‌గౌడ్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రం మాదిగ, దేవునూరి రవీందర్, పసులస్వామి, బొడ్డు రాజయ్య, రాములు తదితరులున్నారు.

మహా పాదయాత్ర కరపత్రం...

గన్నేరువరం: భద్రాచలంలో 25న ప్రారంభమయ్యే మాలల మహాపాదయాత్ర కరపత్రాన్ని బుధవారం మండలకేంద్రంలో మాలమహానాడు మండల అధ్యక్షుడు మల్లేశం, గౌరవ అధ్యక్షుడు న్యాత సుధాకర్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య హాజరై మాట్లాడారు. దళితులను విడదీసే కుట్రలో భాగంగా రాజకీయ పార్టీల ఎత్తుగడే వర్గీకరణ అంశమని, తిప్పికొట్టి దళితులంతా రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. 38 రోజులు, 35 నియోజకవర్గాలు, 16 జిల్లాల్లో 1000 కిలోమీటర్ల పాదయాత్ర అనంతరం ముగింపు సమావేశం హైదరబాద్‌లోని రవీంద్రా భారతిలో ఉంటుందన్నారు. అనుబంధ కులాలు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలందరూ పాల్గొనాలన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు న్యాత శ్రీనివాస్, రమేశ్, రాజేందర్, యాకోబు, నక్క అంజయ్య, సాగర్, అంజయ్య పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

మానకొండూర్‌రూరల్: మండలంలోని వేగురుపల్లిలో డ్రైనేజీ పనులను బుధవారం గ్రామస్తులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మండల మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, సంపత్‌రెడ్డి, చక్రవర్తి, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత

గన్నేరువరం: మండలంలోని హన్మాజిపల్లికి చెందిన దాసరి శ్రావణ్ చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందాడు. జనరల్ ఇన్సూరెన్స్ కింద రూ.20 లక్షల చెక్కును గుండ్లపల్లి ఎస్‌బీఐ బ్యాంకు అధికారులు బుధవారం శ్రావణ్ తండ్రి వెంకటయ్యకు అందించారు. రీజనల్ మేనేజర్ వెంకటేశ్, చీఫ్ మేనేజర్ ప్రసాద్, బ్యాంకు మేనేజర్ వేణు మాధవ్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఏరియా మేనేజర్ కిరణ్ ఉన్నారు.

చేపపిల్లలు పంపిణీ


చేపపిల్లలను పంపిణీ చేస్తున్న అధికారులు

చిగురుమామిడి: మండల కేంద్రంలో బుధవారం ఆయా గ్రామాలకు చెందిన తొమ్మిది మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల బాధ్యులకు 80వేల చేపపిల్లలు పంపిణీ చేశామని జిల్లా ఫిషరిష్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మంజుల తెలిపారు. ఎంపీడీఓ ఖాజామొయినోద్దిన్, మండల ఏవో రమ్యశ్రీ, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జక్కుల బాబు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పెసరి రాజేశం, గూల్ల బాలయ్య, చెరుకు సంజీవు, వెంకటేశం, పిల్లి కొంరయ్య, పిల్లి శ్రీనివాస్, రమేశ్ సురేశ్ పలువురు పాల్గొన్నారు.



మానకొండూర్‌రూరల్: మండలంలోని సదాశివపల్లి రోడ్డు సమీపంలో మానకొండూర్ శివారులోని రైస్‌మిల్లుల నుంచి మురుగునీరంతా రోడ్డు పక్కన చేరుతోంది. దీంతో మురుగునీరు పందులకు ఆవాసంగా మారింది. దుర్గంధం భరించలేకపోతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రేవంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, మానకొండూర్, సెల్ నం : 98851 61773

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9393557752

మహిళలు ఆర్థికంగా ఎదగాలి


క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ రాధిక

హుజూరాబాద్‌రూరల్: ఇందిరాగాంధీ మహిళా శక్తి క్యాంటీన్లతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అన్నారు. పట్టణంలోని మున్సిపల్ ఆవరణలో ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను బుధవారం కమిషనర్ సమ్మయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కోటిమంది మహిళలు కోటీశ్వరులు అనే కార్యక్రమం చేపట్టిందని, వెంకటేశ్వర సమైఖ్యలోని శ్రీసాయి సంఘం సభ్యులు గ్రూప్‌గా ఇందిరా గాంధీ మహిళా శక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తోట రాజేంద్రప్రసాద్, తొగరు సదానందం, ముక్క రమేశ్, కల్లెపల్లి రమాదేవి, మారెపల్లి సుశీల, కేశిరెడ్డి లావణ్య, మెప్మా డీఎంసీ శ్రీవాణి, ఇన్‌చార్జి టీఎంసీ మల్లీశ్వరి, మేనేజర్ అనిల్ తదితరులున్నారు.

ఆయిల్‌పాం సాగుతో అధిక లాభాలు

హుజూరాబాద్‌రూరల్: ఆయిల్‌పాం సాగుతో రైతులకు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి.కమలాకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో ఆయిల్‌పామ్ నర్సరీలు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ కంపెనీ రీజినల్ మేనేజర్ భరత్ సాగుకు అనుకూల పరిస్థితులు, దిగుబడి, అమ్ముకునే విధానం, మార్కెటింగ్ సౌకర్యం, జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామంలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. డివిజన్ ఉద్యానశాఖ అధికారి మంజువాణి. మండల ఏవో భూమిరెడ్డి, కంపెనీ సీఈవో సిద్ధాంత లోహియా, కంపెనీ నర్సరీ మేనేజర్ హరీశ్, ఫీల్డ్ ఆఫీసర్ వేణు, రైతులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

- **తపాలా ఉద్యోగుల నిరసన**

హుజూరాబాద్‌రూరల్: తపాలా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ బుధవారం పట్టణంలోని తపాలా కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ మాట్లాడుతూ.. 24, 25వ తేదీల్లో కూడా నల్లబ్యాడ్జీలతో నిరసన చేపడతామని వెల్లడించారు. పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలన్నారు.

- **సన్మానం**

చిగురుమామిడి: రెడ్డి ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పోటు మల్లారెడ్డి ఎన్నికైన సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. రెడ్డిలందరూ ఐక్యతో ఉండాలని, సీఎం రేవంత్‌రెడ్డి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

- **కూలిన ఇళ్లకు పరిహారం**

చిగురుమామిడి: మండలంలోని 17 గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 16 ఇళ్లు కూలిపోగా ప్రభుత్వం నుంచి పరిహారం మంజూరు చేసిందని తహసీల్దార్ ఎం రమేశ్ తెలిపారు. బుధవారం కార్యాలయంలో మాట్లాడుతూ ఒక్కో ఇంటికి రూ.20వేల రూ.3.20 లక్షలు విడుదలయ్యాయని, పరిహారం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమయ్యాయని, మరో నాలుగు ఇళ్ల వివరాలు కలెక్టర్‌కు పంపించామన్నారు.

- **ఇళ్ల సమస్య సీఎంతో చర్చించాలి**

హుజూరాబాద్‌రూరల్: హుజూరాబాద్ జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను ముఖ్యమంత్రితో చర్చించాలని కోరుతూ హైదరాబాద్‌లో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్ కో కన్వీనర్లు కాయిత రాములు, నిమ్మటూరి సాయికృష్ణ కలిసి వినతిపత్రం ఇచ్చారు.

- **బాధ్యతలు స్వీకరణ**

వీణవంక: వీణవంక ట్రాన్స్‌కో ఏఈగా రజిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

- **పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ**

శంకరపట్నం: మండలంలోని అంబాల్‌పూర్ గ్రామానికి చెందిన పెద్ది కుమారేశ్వర్ జన్మదినం సందర్భంగా కేశవపట్నం పీహెచ్‌సీలో బుధవారం బాలుడి తండ్రి గట్టయ్య రోగులు, వైద్యసిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు.

- **పోలీస్ విధులపై అవగాహన**

చొప్పదండి: పోలీసుల విధులపై ఎస్ఐ గొల్లపల్లి అనూష బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓపెన్ హౌజ్‌లో భాగంగా కార్యక్రమం వివరించామన్నారు. అనంతరం విద్యార్థుల సందేహాలను ఎస్ఐ నివృత్తి చేశారు. గీతా విద్యాలయం ప్రిన్సిపాల్ లింగారావు, తదితరులు పాల్గొన్నారు.

- **రక్తదానం**

గన్నేరువరం/చిగురుమామిడి: పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కరీంనగర్‌లోని పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన కోతి శ్రీనివాస్, చిగురుమామిడి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు యువకులు రక్తదానం చేశారు. పోలీసులు ప్రశంసా పత్రాలు అందించారు.

- **దహన సంస్కారాలకు ఆర్థిక సాయం**

జమ్మికుంట: మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన ఉప్పల రవి అనారోగ్య కారణాలతో బుధవారం మృతి చెందాడు. దహన సంస్కారాలకు పీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతుని కుటుంబానికి రూ.ఐదువేలు పీఎంకే నిర్వాహకుల ద్వారా అందజేశారు.

- **బోరువెల్ సీజ్**

జమ్మికుంట: మున్సిపల్ పరిధి పద్మశాలీవాడలో ఓవ్యక్తి ఇంటి ముందు నడిరోడ్డుపై అక్రమంగా బోరుబావి వేశాడు. మున్సిపల్ టీపీవో శ్రీధర్, ఏఈ నరేశ్ బుధవారం బోరుమోటార్ తొలిగించి సీజ్ చేశారు. రోడ్డుపై అక్రమ నిర్మాణాలు, ఇష్టానుసారంగా బోర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటి యాజమానిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

- **పెండింగ్ డీఏ విడుదల చేయాలి**

ఇల్లందకుంట: పెండింగ్ డీఏ టనే విడుదల చేయాలని డీటీఎఫ్ జిల్లా అడిట్ కమిటీ సభ్యుడు సార్ల సంపత్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మాట్లాడారు. 26న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీపావళి కానుకగా మూడు డీఏలను ప్రటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

- **అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపిక**

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రాంపూర్ కు చెందిన డాక్టర్ గోసికొండ శ్రీరాములు యూపీలోని వారణాసి బెనారస్ విశ్వవిద్యాలయంలో సామాజిక శాస్త్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు ఎంపికయ్యారు. యూనివర్సిటీ విభాగాధిపతి నుంచి నియామక ఉత్తర్వులు అందుకున్నారు.